TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 164 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, మే 15, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఢిల్లీ-లక్నో హైవేపై కారు ప్రమాదం

- కారు పల్టీ కొట్టడంతో ఆరుగురు దుర్మరణం

లక్నో, మే14(పీపుల్స్ మోటివేషన్) :

ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హాపూర్‌లోని గర్ కొత్వాలి ప్రాంతంలో ఢిల్లీ-లక్నో హైవేపై మంగళవారం ఓ కారు అదుపుతప్పి మరో వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో కారు పూర్తిగా ధ్వంసమైంది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆరుగురు మృతి చెందినట్లు హాపూర్ అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజ్‌కుమార్ అగర్వాల్ తెలిపారు. మరణించిన వారిని ఇంకా గుర్తించలేదని.. బాధితుల వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారని చెప్పారు.

# చివరి నిముషం బిల్లులను ఆపండి

- సొంత ప్రయోజనాల కోసం బిల్లుల చెల్లింపులు
- గవర్నర్ నజీర్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి,మే14(పీపుల్స్ మోటివేషన్):

అపధర్మ వైసీపీ ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులను విడుదల చేసేందుకు సిద్ధమైందని.. ఈ బిల్లులను తక్షణమే నిలిపి వేయాలని,ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఓ లేఖ రాశారు. లేఖలో చంద్రబాబు బిల్లుల వివరాలు తెలిపారు. లబ్దిదారులకు చెందాల్సిన నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసేందుకు సిద్ధమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ బిల్లుల విడుదల జరగబోతోంది. కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్ ప్రకటనకు ▶ (మిగతా 2వ పేజీలో..)



## సొంత ఇల్లు.. కారు లేని మోడీ

- రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు
- అఫిడవిట్‌లో ప్రకటించిన ప్రధాని

న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకున్న ఆస్తుల వివరాలను వెల్లడించారు. రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని ప్రకటించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా వారణాసిలో ఆయన సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపరిచారు. అందులో తన పెట్టుబడులు, స్థిర, చరాస్తులను డిక్లేర్ చేశారు.2014లో మోదీ డిక్లేర్ చేసిన ఆస్తులతో పోల్చుకుంటే 2019లో ఆస్తులు స్వల్పంగా పెరిగాయి. 2014లో తన ఆస్తి విలువ రూ1.66 కోట్లు ఉన్నట్టు ఆయన డిక్లేర్ చేశారు. 2019లో అది రూ.2.51 కోట్లకు పెరిగినట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా, తాజాగా ఆయన ప్రకటించిన ఆస్తుల వివరాల ప్రకారం, రూ.2.67 లక్షలు విలువచేసే నాలుగు బంగారు ఉంగరాలు ఉన్నాయి. అదనంగా, రూ.9.12 లక్షలు విలువచేసే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ ఉన్నాయి. ఎన్ఎస్‌సీలో ఆయన పెట్టుబడి 2019లో 7.61 లక్షల నుంచి సుమారు రెండు లక్షలు పెరిగింది. దీనికితోడు, రూ.2.85 కోట్లు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఈఆబ) రూపంలో ఉన్నట్టు 2024 అఫిడవిట్ తెలిపింది. అయితే, ప్రధానికి ఎలాంటి భూములు కానీ, ఇల్లు, కారు, షేర్లు, మ్యూచుఫల్ పండ్స్‌లో పెట్టుబడులు కానీ లేవు. ఆయన చేతిలో రూ.52,920 నగదు మాత్రమే ఉంది. ప్రభుత్వ జీతం, బ్యాంకుల నుంచి వడ్డీలను తన ఆదాయ మార్గాలుగా మోదీ ప్రకటించారు. తన భార్య ఆదాయమార్గాలు తనకు తెలియవని ఆయన తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అలాగే, తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు కానీ, ప్రభుత్వ బకాయిలు కానీ లేవని ఆయన ప్రకటించారు. ఇకపోతే 1978లో దిల్లీ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్.. 1983లో గుజరాత్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇప్పటివరకు తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని తెలిపారు. ఏడో దశలో భాగంగా జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరగనుంది.

# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

ఆదాయపు పన్ను కార్యాలయంలో మంటలు

న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):

దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఢిల్లీలోని ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. మొదట ఐటీ ఆఫీసు వద్దకు 10 అగ్నిమాపక యంత్రాలు చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు యత్నించాయి. అంతలోనే మరో 11 ÷రిరజన్లు అక్కడికి చేరుకోవడంతో మొత్తం 21 ఫైరింజన్లతో మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని జాతీయ మీడియా రిపోర్ట్ చేసింది. మంటలు బిల్డింగ్ లో పలు అంతస్తులకు వ్యాపించడంతో ఐటీవోలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఊపిరి ఆడక కొందరు ఇబ్బంది పడ్డారు. రెస్క్యూ టీమ్, ÷ర్ టీమ్ ఆఫీసులో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తున్నారు. రెస్క్యూ టీమ్ కాపాడిన వారికి ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించిన వారిని అంబులెన్స్ లలో ఆసుపత్రులకు తరలిస్తున్నామని అధికారులు తెలిపారు.

## పులివర్తి నానిపై దాడి అమానుషం

- ఓటమి భయంతోనన్న లోకేశ్

అమరావతి, మే14(పీపుల్స్ మోటివేషన్):



చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా మూక దాడిని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థలో గెలుపు ఓటములు సహజమని.. అపజయం తప్పదనే సంకేతాలతో వైకాపా తన ఫ్యాక్షన్ విష సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. 'పద్మావతి మహిళ యూనివర్సిటీలో స్ట్రాం÷-రగ్ రూమ్ పరిశీలించేందుకు వచ్చిన పులివర్తి నానిపై వైకాపా మూక దాడి దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. నాని అన్నతో మాట్లాడాను. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించాను. పోలీసులు వైకాపా మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను' అని లోకేశ్ ఎక్స్(ట్విటర్‌లో)లో పోస్టు పెట్టారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘినంచిన ప్రధాని

- సుప్రీంలో పిటిషన్ వేయగా తిరస్కరించిన న్యాయస్థానం
- ఇసికి ఫిర్యాదు చేయాలని సూచన



న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ.. ఎన్నికల్లో పోటీ చేయకుండా ప్రధాని నరేంద్ర మోదీపై ఆరేళ్ల పాటు నిషేధం విధించాలని ఓ పిటిషన్ దాఖలైంది. అయితే.. దీనిని సుప్రీంకోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ఇలాంటి వ్యవహారాలపై ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలని న్యాయస్థానం సూచించింది. దీంతో.. ఆ పిటిషనర్ తన పిటిషన్‌ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఫాతిమా అనే మహిళ ఆనంద్ ఎస్ జొంధాలే అనే న్యాయవాది ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ప్రధాని మోదీ విద్వేషపూరిత ప్రసంగాలు చేశారని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. కాబట్టి.. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రధాని మోదీపై ఆరేళ్లపాటు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. అయితే.. ఈ పిటిషన్‌ను స్వీకరించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, ఎస్‌సీ శర్మ నేతృత్వంలోని ధర్మాసనం.. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించింది. అసలు మీరు ఎన్నికల అధికారుల్ని సంప్రదించారా? మాండమస్ రిట్ కోసం మీరు ముందుగా అధికారుల్ని సంప్రదించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పిటిషనర్ తన పిటిషన్‌ని ఉపసంహరించుకున్నారు. కాగా.. ఇంతకుముందు కూడా ఢిల్లీ హైకోర్టులో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఇలాంటి పిటిషన్ దాఖలైంది. దాన్ని కూడా కోర్టు తిరస్కరించింది. ఈ వ్యవహారంపై పిటిషనర్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాడని, అది ఎన్నికల సంఘం పరిశీలనలో ఉన్నప్పుడు కోర్టుని ఆశ్రయించడం సరికాదని న్యాయస్థానం పేర్కొంది. ఏ విధంగా చూసినా ఈ పిటిషన్ విచారణకు అర్హత లేదని పేర్కొంది.

# రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణలో రాగల మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఆవర్తనం ఏర్పడిందని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాలు నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని.. ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే ఈ వర్షాల కారణంగా ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వివరించారు.



# చివరి నిముషం బిల్లులను ఆపండి

- సొంత ప్రయోజనాల కోసం బిల్లుల చెల్లింపులు
- గవర్నర్ నజీర్‌కు చంద్రబాబు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

ముందు బినామీ కాంట్రాక్టర్లకు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేశారు. ఎన్నికల కోడ్‌కు నెలల ముందు డీబీటీ పథకాలకు ముఖ్యమంత్రి అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ఎన్నికల కోడ్‌కు ముందే బటన్ నొక్కిన పథకాలకు సంబంధించిన నిధులు ఎందుకు జమకాలేదో చెప్పాలని కూడా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.అప్పులపైనే ఆధారపడి రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న విషయం మీకు తెలిసిందే. ప్రభుత్వ నిర్వహణ కోసం భారత రిజర్వ్ బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఆరోగ్య శ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సేవలు నిలిపేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు చెబుతున్నాయి. ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం ప్రభుత్వం దారి మళ్లించింది. రుణాలు కింద తెచ్చిన రూ.4 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.7000 కోట్లు ప్రభుత్వం సమీకరించింది. ఈ నిధులన్నీ ప్రభుత్వం ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ప్రయత్నం చేస్తోంది. రాజకీయ స్వార్థం కోసం చేసే ఇలాంటి పనులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వ కుటిల యత్నాలను వెంటనే అరికట్టేందుకు సీఎం జగన్ బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా మీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్‌ను చంద్రబాబు కోరారు. లబ్దిదారులకు మేలు చేసే డీబీపీ పథకాలకు నిధులు చెల్లించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించాలి. ఏపీ గవర్నర్‌కు రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక ముఖ్య కార్యదర్శికి కూడా చంద్రబాబు నాయుడు జత చేశారు.

## ధాన్యం కొనుగోలు చేయండి

**దహెగాంలో రైతుల ఆందోళన**

**కుమ్రంభీం అసిఫాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

ఓవైపు అకాల వర్షాలు రైతులపై పగబడితే.. మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల కష్టాలను, నష్టాలను మరింత పెంచుతున్నాయి. చేతికొచ్చిన మిగిలిన పంటతోనైనా పెట్టుబడి వస్తుందనుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి నిరాశే ఎదురవుతున్నది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్రంలోని రైతులు ఎక్కడికక్కడ రోడ్ల మీదకొచ్చి తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని ఒడ్డు గూడ గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు ఆలస్యంపై ఆందోళన చేపట్టారు. అలాగే తూకంలో కోతలు విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 40కిలోల బ్యాగుకు రెండు నుంచి మూడు కిలోలు అదనంగా తూకం వేస్తున్నరని గుర్తించిన రైతులు కల్లం వద్ద ఆందోళన చేపట్టారు. సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చేసేంత వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## స్ట్రాంగ్ రూమ్‌లకు ఇవిఎంల తరలింపు

**సీల్ వేసి పరిశీలించిన అధికారులు**

**ఆదిలాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో లోక్ సభ స్థానాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 శాసనసభా నియోజక వర్గాలలో పోలింగ్ ప్రక్రియ ముగిసింది. అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల లను ఓట్ల లెక్కింపు కేంద్రమైన అదిలాబాద్ జిల్లాలోని మూడు కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించామని సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి రాజర్షి షా అన్నారు. ఆయా సెగ్మెంట్ల నుంచి తరలించిన ఈవీఎంలను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకనుగుణంగా వాటిని స్ట్రాంగ్ రూమ్ లలో నియోజకవర్గాల వారీగా అమర్చడం జరిగిందన్నారు. మంగళవారం ఉదయం అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్, రిటర్నింగ్ అధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సమక్షంలో సీల్ వేశారు. మంగళవారం ఉదయం 4.00 గంటల ప్రాంతంలో పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కు చేరుకున్న ఈవియం లను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్థానిక టిటిడిసి హాల్ లో ఏర్పాటు చేసిన అదిలాబాద్, బోథ్ ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోని స్టాం÷-రగ్ రూమ్ లకు తరలించిన పిదప శాంతినగర్ లో ఏర్పాటు చేసిన గోదాంను పరిశీలించారు.

## విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం యత్నం: కోమటిరెడ్డి

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కోసం కేంద్రంతో చర్చిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో తెలిపారు. హైదరాబాద్ లో సూపర్ గేమ్ ఛేంజర్ గా ఆర్ఆర్ఆర్ వచ్చిందన్నారు. దీంతో పాటు హైదరాబాద్ నుంచి విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే సాధన కోసం కూడా గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ప్రయత్నించానని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు . హైదరాబాద్ నుంచి విజయవాడ ఒక ఎక్స్ ప్రెస్ హైవే పెట్టాలని.. ఒక గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు చేసే ప్రయత్నంలో ఉన్నట్టు తెలిపారు. అది మంజూరు అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ ఎవ్వరూ ÷÷-లట్ ఎక్కరని తెలిపారు. దేశంలో హైదరాబాద్ ను రోల్ మోడల్ సిటీగా మార్చుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇంకా ఎన్నో అభివఅద్ధి చేయాల్సినవి ఉన్నాయని వెల్లడించారు.

# ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

**400 సీట్లు లక్ష్యం కోసం పోరాడుతున్నాం**

**బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి**



**న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతున్నామని అన్నారు. 400కు పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో తాము పోరాడుతున్నామని పశ్చిమబెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్ పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ఠ అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయం మమతా బెనర్జీ గుర్తుంచుకోవాలన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

సామాన్య జనాలకు బంగారం ధరలు చుక్కలు చూపెడుతున్నాయి. దీంతో బంగారం కొనాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే తులం బంగారం(24 క్యారెట్) రూ.72 వేలు దాటి పరుగులు పెడుతోంది. దీంతో బంగారం అందని ద్రాక్షగా మారింది. ఈక్రమంలో మంగళవారం స్వల్పంగా బంగారం ధరలు దిగి వచ్చాయి. ఈరోజు తులంపై రూ.10 తగ్గగా, కిలో వెండిపై రూ.100 తగ్గింది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,140 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,240కు చేరుకుంది. ఇక, కిలో వెండి ధర రూ.89,900గా ఉంది.దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,290 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,350గా ఉంది. ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,140 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,240గా ఉంది.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**బిజెపి లక్ష్మణ్ అతిగా ఊహించుకుంటున్నారు**

**బిజెపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యలేఉ తమతో టచ్‌లో ఉన్నారు**

**మీడియా సమావేశంలో జగ్గారెడ్డి వ్యాఖ్య**

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని.. ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఓటర్లు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారని అన్నారు. ఎన్ఇనకలు ప్రశాంత నిర్వహణకు తాము కూడా సహకరించామని అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలో ఉన్నాం కదా అని ఎవరికి ఇబ్బంది కలిగేంచేలా ప్రవర్తించలేదని చెప్పారు. పోలీసులు వ్యవస్థని దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సక్సెస్ అయిందని తెలిపారు.బీజేపీ అవాస్తవాలు మాట్లాడుతోందన్నారు. తమ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. 65 సీట్లు ఉన్న కాంగ్రెస్ ఎందుకు పడిపోతుందని బిజెపి నేత లక్ష్మణ్‌ను ఆయన ప్రశ్నించారు. లక్ష్మణ్ ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ పార్టీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పండితుడు లెక్క జాతకాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఆగస్టులో కాంగ్రెస్ గవర్నమెంట్ సంక్షోభంలో పడుతుందని లక్ష్మణ్ ఎలా అన్నారని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తారు అనటంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తమ పథకాలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ నాయకులు గందరగోళం అవుతూ ప్రజలను కూడా గందరగోళంలో పడేస్తున్నారని అన్నారు. హామీలు ఇచ్చి ఎగనామంపెట్టడంలో బీజేపీ నాయకులు దిట్టలని విమర్శలు గుప్పించారు. ప్రతివిషయంలో బీజేపీ నేతలు దేవుడిని అడ్డం పెట్లుకుని ప్రగల్భాలు పలుకుతారని విమర్శించారు. మోసం అంటే ఎలా ఉంటుందో కూడా కాంగ్రెస్‌కి తెలియదన్నారు. చెప్పిన పని ఇచ్చిన మాట చేయడం మాత్రమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునని అన్నారు. ఎమ్మెల్యేలు మనసు మార్చుకుని రావటం వేరని.. విలీనం వేరని.. ఈ విషయంలో లక్ష్మణ్ రాంగ్ స్టేట్ మెంట్ ఇచ్చారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి నుంచి ఒక 20 మంది.. బీజేపీ నుంచి ఒక 5 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని.. ఆ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలా వస్తే తమకు 90 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని చెప్పారు. లక్ష్మణ్‌కి పొలిటికల్ చిప్ కారాబ్ అయినట్టు ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చిప్ వేసుకొని రావలని... కావాలంటే దానికి అయ్యే ఖర్చు కాంగ్రెస్ పార్టీనే ఇస్తుందని జగ్గారెడ్డి సెటైర్లు గుప్పించారు.

## కాశీతో నా అనుబంధం ప్రత్యేకం

**ఎమోసనల్ వీడియో పోస్ట్ చేసిన మోడీ**

**వారనాసి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల వేడి కొనసాగుతున్న క్రమంలో సోమవారం 4వ దశ ఎన్నికలు ముగిసాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగం మరో కీలక ఘట్టానికి తెర లేచింది. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ వారణాశిలో నామినేషన్ వేసారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ఎన్డీఏ కూటమిలోని పార్టీల అధినేతలకు ఆహ్వానం అందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఈ కార్యక్రమాని హాజరయ్యారు. మరికొన్ని గంటల్లో నామినేషన్ దాఖలు చేయనున్న క్రమంలో ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. వారణాసితో తనకు ఉన్న అనుబంధం గురించి వివరిస్తూ వీడియోను దేశ ప్రజలతో పంచుకున్నారు. ఈ వీడియోలో మోదీ తొలిసారి వారణాసిని ఎప్పుడు సందర్శించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎలా ప్రారంభించారు. లాంటి వివరాలను పేర్కొన్నారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారణాసి రూపురేఖలు ఎలా మారాయన్న విషయాన్ని ఇందులో సవివరంగా వివరించారు. ఇక వీడియోతో పాటు నరేంద్ర మోదీ.. 'కాశీతో నా అనుబంధం అద్భుతమైంది. సమగ్రమైంది, సాటిలేనిది. ఈ భావాన్ని మాటల్లో వ్యక్తీకరించలేను' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు.

## శంషాబాద్‌లో నిలిచిపోయిన ఇండిగో విమానం

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం మరోమారు ప్రయాణికులకు చుక్కలు చూపింది. ఇది ఇక్కడే రన్‌వేపై కదలకుండా నిలిచిపోయింది. మంగళవారం ఇండిగో 6ఏ 6707 విమానం హైదరాబాద్ నుంచి కొచ్చిన్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే సరిగ్గా టేకాఫ్ సమయంలో ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విమానం రన్‌వేపై నిలిచిపోయింది. దాదాపు గంట నుంచి టేకాఫ్ కాకుండా విమానం రన్‌వేపై నిలిచిపోయవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేసారు. అయితే ఇండిగో విమానంలో రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు కాంగ్రెసు పార్టీ నేతలు ఉన్నారు. గంట గడిచినప్పటికీ విమానం టేకాఫ్ అవకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. విమానంలో సాంకేతికలోపాన్ని సరిచేసే పనిలో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది ఉన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌కు ఇవిఎంల తరలింపు

**భారీ భద్రత ఏర్పాటు చేశామన్న కలెక్టర్**

**విజయవాడ, మే14(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లోకి తరలించారు. నోవా, నిమ్రా కాలేజీల్లో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ ఢిల్లీరావు మంగళవారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. 27 స్ట్రాంగ్ రూంలు 4 బిల్డింగులలో ఏర్పాటు చేశామన్నారు. అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేయడం జరుగుతుందన్నారు. వెంటిలేటర్లు, విండోలు అన్నీ సీల్ చేసినట్లు తెలిపారు. రెండు లాక్‌లు ఉంటాయని.. ఒక లాక్ కలెక్టర్ ప్రతినిధి వద్ద, ఒక లాక్ ఆర్ఓ వద్ద ఉంటాయన్నారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్, స్టేట్ పోలీస్ ఫోర్స్ కంట్రోల్ భద్రతలో ఉంటుందని చెప్పారు. ప్రతీరోజూ ఇద్దరు ఎంఆర్ఓలు, రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. అన్నిరకాల ÷ర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ (ంఖ ఇ÷ఇబితినీనిబ 2024) 80.11? వరకూ వచ్చిందని అంచనా వేశామన్నారు. జగ్గయ్యపేటలో 90? దగ్గరలో పోలింగ్ జరిగినట్టు తెలిసిందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా ప్రజలు సహకరించారన్నారు. జూన్ 4న కౌంటింగ్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఢిల్లీ రావు వెల్లడించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్‌దే

- ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

**కామారెడ్డి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్ గెల్చుకుంటుందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 11 ఎంపీ సీట్లను గెలుస్తుందని తెలిపారు. మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీంమ్ అని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఎస్ఎస్ ఏజెంట్ అని అన్నారు. నిన్న తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పువ్వు గుర్తుకు ఓటెయ్యమని చెప్పడం నిదర్శనం అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కేసీఆర్ కూతురు కవితను జైలు నుంచి బెయిల్ పై బయటకు తీసుకురావడానికి కేసీఆర్ బీజేపీతో లోపాయి కారి ఒప్పందం కుదుర్చు కున్నాడని షబ్బీర్ అలీ ఆరోపించారు. నిన్నటి వరకు దేశంలో ప్రాంతీయ పార్టీల నాయకులు ప్రధానమంత్రి అవుతారని చెప్పిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీని బీజేపీ పార్టీకి అమ్మిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని దుయ్యబట్టారు. ఐదు నెలలలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు. బీజేపీ పార్టీకి అమ్ముడుపోయిన పార్టీ బీఆర్ఎస్ అని తీవ్ర విమర్శలు చేశారు. మతతత్వ పార్టీతో కలిసిన బీఆర్ఎస్ పార్టీకి.. సెక్యులరిజం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు.

## నిజామాబాద్ సీటు మాదే

- కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి

**నిజామాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

నిజామాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ గెలువ బోతుందని కాంగ్రెస్ నేతలు అన్నారు. లక్షా 30 వేల మెజారిటీ తో జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి పై.. కాంగ్రెస్ నేతల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి , ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆశించిన స్థాయిలో ఓటింగ్ జరిగిందన్నారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వరం. అభ్యర్థి మంచి తనం మనకు ప్లస్ పాయింట్ అని వారు వ్యాఖ్యానించారు. బీఅర్ఎస్. నాయకులు బీజేపీ తో కుమ్మక్కయ్యరు. క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డ. ప్రజలు మాకు ఓటు వేశారన్నారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ గెలుపు బాట లో ఉందని పోలింగ్ సరళి బట్టి తెలుస్తుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేశారని, బీజేపీ మతతత్వ పార్టీ అని ఆయన ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ నేతలు ముందుకు వెళ్లారని జీవన్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్నికలు శాంతి యుతంగా జరిగాయని, మత సామరస్యానికి ప్రతీకగా నిజామాబాద్ నిలిచిందన్నారు. చక్కెర కర్మాగారం పున ప్రారంభానికి ప్రభుత్వం చిత్త శుద్ధి నీ ప్రజలు గుర్తించారని, సమిష్టి నాయకత్వం వల్లే విజయం వరించబోతుందని ఆయన పేర్కొన్నారు.

## బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుంది

- బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా

**మహబూబ్‌నగర్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుందని మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థిగా 3 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందుతానని తెలిపారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో అరుణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వారు ఓటర్లకు డబ్బులు చూపి ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని డీకే అరుణ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చెప్పకుండా.. తనపై వ్యక్తిగత దూషణలు చేశారని తెలిపారు. ఒక మహిళ అని కూడా చూడకుండా తనను కించ పరిచారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ నాయకులు అనేక రకాలుగా తనపై దూషణలు చేశారని ఆరోపించారు. ఒక మహిళ ఎంపీ స్థానంలో పోటీ చేస్తే ప్రజాదరణ తట్టుకోలేక తనను ఓడించేందుకు విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాలనలో ప్రజలను నుండి తీవ్ర ఆసంతృప్తి కొని తెచ్చుకుందని తెలిపారు. నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను చూసి దేశ భవిష్యత్ కోసం.. గ్రామ గ్రామాన యువకులు, మహిళలు, వృద్దులు బీజేపీకి ఓటేసి మద్దతు తెలిపారన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

**ఇవిఎంలను చేర్చి సీలు వేసిన అధికారులు**

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ వ్యాప్తంగా ఇవిఎలంను ఆయా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు. భద్రతా బలగాల సమక్షంలో వీటిని ఆయా కేంద్రాలకు చేర్చారు. సిసి కెమరాలను ఇప్పటికే అమర్చారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలు మోహరించారు. ఆయా స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలు, స్టాం÷-రగ్ రూమ్స్ వద్ద రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. అలాగే స్టాం÷-రగ్ రూముల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశారు. అగ్నిమాపక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ పక్రియ ముగిసింది. నిన్న ఉదయం 7 గంటల పోలింగ్ మొదలవగా సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సరైన సమయానికే పోలింగ్ ముగియగా.. మరికొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద మాత్రం రాత్రి 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల లోపు క్యూలో నిల్చున్న ఓటర్లకు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 11 గంటల వరకు పోలింగ్ పక్రియ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 64.74శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

# 13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

- కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ సాధిస్తున్నాం
- బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉంటే అంచనా వేయడం సులువు. భారాస శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి. భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు.

## ఎన్నికలు ముగిశాక ఎఐఎం రిగ్గింగ్

- రియాసత్ నగర్ బూత్ 40లో ఈ ఘటన
- హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలత ఆరోపణ

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో ఎన్నికలు ముగిసిన తరువాత ఎంఐఎం నేతలు రిగ్గింగ్ చేశారని హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత సంచలన ఆరోపణలు చేశారు. చంద్రాయణ్ గుట్టలోని రియాసత్ నగర్ బూత్ నంబర్ 40లో రిగ్గింగ్ జరిగిందని ఆమె ఆరోపించారు. ఆ సమయంలో ఒక్క అధికారి, పోలీసు కూడా అక్కడ లేరని పేర్కొన్నారు. హిజాబ్ ధరించి ఉన్న దాదాపు 150కి పైగా యువతులు, మహిళల్ని వేరే చోటు నుంచి తీసుకొచ్చి వారితో దొంగ ఓట్లు వేయిస్తున్నారని సమాచారం అందగానే అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. అసదుద్దీన్ ఒవైసీ పదే పదే హిట్లర్ పేరు ప్రస్తావిస్తారు.. హిట్లర్ రాజ్యమంటే ఇలాగే ఉంటుందంటూ మండిపడ్డారు. బతికున్న ఎంతో మందిని చనిపోయారని చెబుతూ ఓటు వేయకుండా అడ్డుకున్నారని, రాక్షస రాజ్యానికి అంతం లేదా అని ప్రశ్నించారు. ఎంత పిలిచినా తలుపులు తెరవలేదు.. తాను పోలింగ్ బూత్ కు వెళ్లగా రిగ్గింగ్ జరిగినట్లు గుర్తించానని, అక్కడ పోలీసులు, అధికారులు లేరని మాధవీలత తెలిపారు. కిటికీల నుంచి వీడియోలు తీయగా.. రిగ్గింగ్ జరిగినట్లు, లోపల మనుషులు ఉన్నట్లు గుర్తించామన్నారు. తాను ఎక్కడికి వెళ్తే అక్కడికి ఎంఐఎం మనుషులు, పోలీసులు వస్తున్నారని.. సెక్యూరిటీగా బీజేపీ కార్యకర్తలు ఉంటే, వారిపై సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం వారికి మద్దతుగా నిలిచారని, గంటసేపు తాను అక్కడే ఉండగా.. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వచ్చి ఎంత సేపు డోర్ కొట్టినా, పిలిచినా లోపల నుంచి ఎవరూ స్పందించకపోవడం దారుణమన్నారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ మీద ఇళు ఉంటుందా, ఇక్కడ అందుకు భిన్నంగా ఉందని చెప్పారు. మొఘల్ పురాలో అసదుద్దీన్ ఒవైసీ సమక్షంలో 500 మంది కలిసి ర్యాలీ చేశారు. తన మీద ఇష్టం ఉన్నట్లు అరుస్తూ బండ బూతులు తిడుతూ దుర్మార్గంగా ప్రవర్తించినట్లు తెలిపారు. వెంటనే సీఆర్పీఎఫ్ సిబ్బంది స్పందించి తనను సేఫ్ గా కారులో తరలించారని చెప్పుకొచ్చారు. గో÷-డలెన్ జూబ్లీ స్కూళ్లో ఓ మైనర్ ను పట్టుకోగా, మైనర్ అని రాస్తామన్నారు. ఈరోజు హాలిడే అని రేపు కేసు నమోదు చేస్తామని చెబుతున్నారని వాపోయారు. కొందరు పోలింగ్ బూత్ లో ఓటు వేసి బయటకు వచ్చాక, షర్ట్ మార్చుకుని వెళ్లి మరో ఓటు వేసి రావడం చూశామన్నారు. ది ప్రజాస్వామ్యం కాదా, 21వ శతాబ్దంలో లేమా అని మాధవీ లత ప్రశ్నించారు. దొంగ ఓట్లు వేస్తున్నారని, మీరు చెక్ చేయండని చార్మినార్ ప్రాంతంలో లేడీ కానిస్టేబుల్ ను తాను అడగగా.. తమకు ఎలాంటి సూచనలు లేవని, తమకు సంబంధం లేదని చెప్పడాన్ని తప్పుపట్టారు. బురఖా తీసి చెక్ చేయాలని కోరగా, ప్రిసైడింగ్ ఆఫీసర్ కు తమ సహాయం కావాలని అడిగితే మాత్రమే చెక్ చేస్తామన్నారు. లేకపోతే అక్కడ రిగ్గింగ్ జరిగినా, దొంగ ఓట్లు వేసినా, దుర్మార్గం జరిగినా చూస్తు కూర్చుంటామన్నట్లు పోలీసులు వ్యవహరించారని మాధవీ లత ఆరోపించారు. ఇన్ని రోజులు తాను చేసింది పాదయాత్ర కాదని, ఓట్లు డిలిట్ అయిన వారి వివరాలు తీసుకుని ఇంటింటికి పాదయాత్ర చేసి చూపిస్తానన్నారు. ప్రతి బూత్ లో 150 నుంచి 200 హిందువుల ఓట్లు తొలగించారని, ఈ అన్యాయాలను చూస్తూ సహించేది లేదన్నారు. చనిపోయారని చెబుతూ బతికున్న హిందువుల ఓట్లను తొలగించారని సంచలన ఆరోపణలు చేశారు.

## తిరుపతిలో టిడిపి ఆందోళన..లాఠీఛార్జ్

**తిరుపతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీ వద్ద ఈ సాయంత్రం చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడిని నిరసిస్తూ టీడీపీ శ్రేణులు పద్మావతి వర్సిటీ రోడ్డుపై బైఠాయించి.. పులివర్తి నాని అనుచరులు నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో, పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనకారులపై లాఠీచార్జి చేసి, వారిని అక్కడ్నించి చెదరగొట్టారు. తొలుత సాధారణ పోలీసులు రాగా, వారితో టీడీపీ నేతలకు వాగ్వాదం జరిగింది. తమకు న్యాయం చేయాలని టీడీపీ కార్యకర్తలు కోరారు. ఈ దశలో ప్రత్యేక బలగాలు రంగప్రవేశం చేసి టీడీపీ కార్యకర్తలపై లాఠీ చేశారు.

## నేను రాజ్యాంగ పరిరక్షకుడను

- దానిని మారుస్తాననడం పచ్చి అబద్ధం
- ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ

**న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):**

రాజ్యాంగాన్ని మార్చనున్నారంటూ విపక్షాలు తనపై చేస్తున్న ఆరోపణలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తోసిపుచ్చారు. తాను రాజ్యాంగ పరిరక్షకుడనని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో మంగళవారంనాడు నామినేషన్ వేసిన అనంతరం ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలపై మోదీ సమాధానమిచ్చారు. 'కాశీ' అనేది కేవలం ఒక మాట కాదని, అదొక భావోద్వేగమని వారణాసితో తనకు ఉన్న అనుబంధాన్ని మోదీ తెలియజేశారు. కాశీ ఎప్పటికీ చెక్కుచెదరదని, శతాబ్దాలుగా ఇది జనావాసంగా ఉందని చెప్పారు. గత పదేళ్లుగా కాశీతో తన అనుబంధం పెరుగుతూ వచ్చిందన్నారు. గంగా మాత అక్కున చేర్చుకుందనే అనుభూతి తనను ఎంతగానో ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో తనకు ఎదురైన అనుభవాలను, అప్పుడప్పుడు మధ్యలో ప్రసంగాన్ని ఆపి పెద్దలు, దివ్యాంగులు కనిపించినప్పుడు కనిపించినప్పుడు వారికి సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయమని కోరడంపై ప్రధాని మాట్లాడుతూ, ప్రజలతోనూ, వారి ఆలోచనతోనూ తాను కనెక్ట్ అవుతుంటానని చెప్పారు. జీవంలేని రోబోలా కేవలం ప్రసంగాలు ఇవ్వడం, పూర్తికాగానే వెళ్లిపోవడమనేది తన ప్రపంచం కాదని తెలిపారు.విపక్షాలు తనును ఆడిపోసుకోవడంపై మాట్లాడుతూ, ఇలాంటి వాటిని తాను పెద్దగా పట్టించుకోనని చెప్పారు. 'నేను ఎగ్జిట్ కాకముందే వాళ్లు ఇలాంటివి మొదలుపెట్టారు. నేను వెళ్లిపోయిన తర్వాత కూడా వారు ఇదే తీరు కొనసాగిస్తారని అనుకుంటున్నాను' అని వ్యాఖ్యానించారు. భగవంతుడు ఒక ప్రత్యేక పని మీద తనను పంపినట్టుగా భావిస్తుంటానని, తనకు అప్పగించిన పనని కొనిసాగిస్తూనే ఉంటానని మోదీ స్పష్టం చేశారు.

## టీడీపీ, వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు

- తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తత..టియర్ గ్యాస్ ప్రయోగం

**తాడిపత్రి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ, వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు చేసుకోగా.. సిఐ మురలీకష్ణ తలకి గాయాలయ్యాయి. సోమవారం టీడీపీ నేత సూర్య ముని ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం పీఎస్ వద్ద జేసీ ప్రభాకర్ ధర్నాకు దిగారు. తర్వాత ఆయన పెద్దారెడ్డి ఇంటివైపు కార్యకర్తలతో వెళ్తుండగా వైసీపీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో.. ఉద్రికత చోటు చేసుకుంది. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు చేసుకున్నారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. అయితే పోలింగ్ సమయంలో వైసీపీ పలు అల్లర్లు, అరాచకాలు సృష్టించింది. పలు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై వైసీపీ మూకలు పెద్దఎత్తున దాడులకు పాల్పడుతున్నాయి. అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో మరోసారి వైసీపీ అల్లరి మూకలు దాడులకు తెగడుతున్నాయి. తాడిపత్రి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడులకు పాల్పడ్డారు. వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరులు రాళ్లదాడి చేశారు. ఈ రాళ్లదాడిలో పలువురు టీడీపీ నేతలు, అడిషనల్ ఎస్పీ రామకృష్ణకు తీవ్రగాయాలు అయ్యాయి. ఎస్పీని స్థానిక ఆస్పత్రికి తరలించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్ద వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున చేరి రాళ్ల దాడులకు పాల్పడుతున్నాయి. వైసీపీ నేతలను అడ్డుకోడానికి టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ, టీడీపీ నేతలు పరస్పరం రాళ్ల దాడులు చేసుకుంటున్నారు. ఇరు వర్గాలను పోలీసులు చెదరగొట్టారు. తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటి వైపు టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, అనుచరులు దూసుకుపోతున్నారు. దాడులను అడ్డుకోవడానికి పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటికి, పెద్దారెడ్డి ఇంటికి మధ్యలో ఉన్న కాలేజీ గ్రౌండ్ రణరంగంగా మారింది. కార్యకర్తలను చదరగొట్టేందుకు పోలీసుల్గ ÷రిరగ్ ఓపెన్ చేశారు. దీంతో తాడిపత్రిలో తీవ్ర టెన్షన్ నెలకొంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । మే । 15 । 2024



# రేషన్ షాపులను పటిష్టపరుస్తాం

- సన్నబియ్యంతో పాటు మరిన్ని సరుకుల అమ్మకం
- రైతు రుణమాఫీపై బ్యాంకర్లతో చర్చిస్తాం: సిఎం రేవంత్

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

రేషన్ షాపులను పటిష్టం చేసే ఆలోచన ఉందని, రేషన్ షాప్‌లో సన్న బియ్యంతో పాటు మరికొన్ని సరుకులు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రేషన్ దుకాణాల్లో ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు పంపిణీ చేస్తామన్నారు. మీడియా చిట్ చాట్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలు, రాజకీయాలు ముగిశాయని రేపటినుండి పరిపాలన సంక్షేమం పైనే తన దృష్టి ఉంటుందని చెప్పారు. రైతులు, విద్యార్థులు,త్రాగు సాగు నీరు వీటిపైనే దృష్టి పెడతానన్నారు. రైతురుణ మాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చెప్పారు. రైతులను ఒకేసారి రుణవిముక్తులను చేస్తామని స్పష్టం చేశారు. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని .. కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకుని.. నిర్ణయం ఉంటుందన్నారు. అఖిల పక్షం పెడతామని రైతుల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. మిల్లర్స్ అక్రమాలు చేస్తామంటే తాట తీస్తామని హెచ్చరించారు. మేము చెప్పిన పంటలకు మద్దతు ధర ఇస్తామని తెలిపారు. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామని.. ఇది నిరంతరం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుకు రేషన్ కార్డుకు సంబంధం ఉండదన్నారు. కార్పోరేట్ విద్యలో ఫీజుల నియంత్రణపై దృష్టి పెడతామని.. అన్ని యువర్సిటీలకు వైస్ ఛాన్సలర్ వేస్తామని వెల్లడించారు. రైతు రుణమాఫీపై ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటానన్నారు. ఎస్ఎల్‌బిసి మీటింగ్ పెట్టి.. రైతుల రుణాలకు సర్కార్ గ్యారంటీ ఇస్తుందని చెప్పారు. రైతులకు ఒకేసారి రుణ విముక్తి కల్పిస్తామన్నారు సీఎం. ధరణిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు రేవంత్. కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామన్నారు. అఖిలపక్షం పెట్టి..రైతుల సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలు కానుండటంతో సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫాం పంపిణీపై సమీక్షిస్తానన్నారు.

# వైకాపా వరుస దాడులపై ఆందోళన

- మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలు దారుణం
- చర్యలు తీసుకోవాలని డిజిపిని కోరిన చంద్రబాబు

**అమరావతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వారి ఆస్తులపై వైకాపా వరుస దాడులు, విధ్వంసాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై డీజీపీతో ఆయన మాట్లాడారు. పోలింగ్ తర్వాత ప్రణాళికాబద్ధంగా మాచర్లలో వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాడులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. మాచర్లలో వందలమంది ప్రైవేటు సైన్యంతో జరుపుతున్న దాడులను అరికట్టడానికి అదనపు బలగాలను పంపాలని కోరారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటుచేయాలని, దాడులకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక జిల్లాల్లో పోలింగ్ అనంతరం జరుగుతున్న దాడులను ప్రస్తావించి, శాంతిభద్రతల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్టాం÷-రగ్ రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగి వస్తుండగా.. నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది. దాడిని నిరసిస్తూ తెదేపా నేతలు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మరోవైపు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో వైకాపా మూకలు మరోసారి రెచ్చిపోయాయి. పోలింగ్ రోజు విధ్వంసం సృష్టించిన ఆ పార్టీ శ్రేణులు ఇవాళ కూడా దాడుల పరంపరను కొనసాగించాయి. మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేటసన్నెగండ్ల గ్రామానికి వెళ్తూ మధ్యలో కారంపూడిలో ఆగారు. ఈక్రమంలో ఒక్కసారిగా తెదేపా కార్యాలయంపై దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, సమీపంలో ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. రోడ్డు పక్కన తెదేపా నేత జానీబాషా వాహనానికి నిప్పు పెట్టారు. దాడులను ఆపేందుకు యత్నించిన కారంపూడి సీఐ నారాయణస్వామిపై కూడా దాడికి తెగబడ్డారు. పట్టణంలో తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు.

# ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై కేసు నమోదు

**కడప, మే14(పీపుల్స్ మోటివేషన్):**

వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిపై మంగళవారం కేసు నమోదైంది. ఎమ్మెల్యేతో సహా ఆయన అనుచరులు 11 మందిపై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సోమవారం పోలింగ్ సందర్భంగా చాపాడు మండల పరిధిలోని చిన్నగులవలూరులో ఇద్దరు టిడిపి ఏజెంట్లు కుచ్చుపాప ఉగ్ర నరసింహులు, వినోద్‌లపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారు. ఈ ఘటనలో ఇరువురికీ బలమైన గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని కర్నూలు ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డితోపాటు పాలగిరి లక్ష్మీనారాయణరెడ్డి, మనీష్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సగిలి చంద్ర ఓబుళరెడ్డి, గంజికుంట హర్షవర్ధన్‌రెడ్డి, బోర్రా శంకర్‌రెడ్డి, ఏరాశి భాస్కర్‌రెడ్డి, పాలగిరి చంద్రమోహన్‌రెడ్డి, చంగా చంద్ర ఓబుల్‌రెడ్డిలపై చాపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, సోమవారం ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ వంద మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేస్తామని చెప్పారు. 11 మందిపైనే కేసు నమోదు చేశామని చెప్పడం వెనుక ఎవరి ప్రమేయమైనా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# రెసిడెన్షియల్ పరీక్షా ఫలితాలు విడుదల

**అమరావతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలోని రెసిడెన్సియల్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఏపీఆర్ఐసీ సొసైటీ కార్యదర్శి నరసింహారావు తదితరులు మంగళవారం విడుదల చేశారు. ఏప్రిల్ 25న ఈ పరీక్షలు నిర్వహించగా తాజాగా ఒకేసారి ఫలితాలను విడుదల చేశారు. మార్కులు, రిజర్వేషన్, స్పెషల్ కేటగిరీ, స్థానికత ఆధారంగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో సీట్లు కేటాయిస్తారు. ఫలితాలు పొందేందుకు విద్యార్థులు తమ క్యాండిడేట్ ఐడీ, పుట్టిన తేదీ, క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, ఈఈటీ, సీజీటీ గ్రూపుల్లో; పరీక్షలో అర్హత సాధించిన వారికి డిగ్రీ ఫస్ట్ ఇయర్‌లో పలు కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ పరీక్ష ద్వారా ఐదో తరగతిలో కొత్తగా ప్రవేశాలు కల్పించడంతో పాటు 6,7,8 తరగతుల్లో మిగిలివున్న సీట్లను భర్తీ చేయనున్నారు. రెసిడెన్సియల్ పాఠశాలల్లో 5 నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాలకు నిర్వహించిన ఈ పరీక్షకు 25,216 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే, జూనియర్ కళాశాలల్లో ప్రవేశ పరీక్షకు 49,308 మంది, నాగార్జునసాగర్ డిగ్రీ కాలేజీలో ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షకు 963మంది చొప్పున విద్యార్థులు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

# ప్రసంగాలతో జాగ్రత్త

**అగ్రనేతలకు ఇసి హెచ్చరిక**

**న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో లోక్‌సభ ఎన్నికల సందడి కొనసాగుతోంది. మొత్తం ఏడు విడతల పోలింగ్‌లో ఇప్పటివరకు నాలుగు విడతలు ముగిశాయి. మరోవైపు.. ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీలు తమదైన విమర్శనాస్త్రాలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రచార ఉపన్యాసాల విషయంలో అగ్ర నేతలకు ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఎన్నికల వేళ ఆయా పార్టీల అగ్ర నాయకుల నుంచి మంచి ప్రసంగాలను ఆశిస్తారని.. దీంతో వారు ఆమేరకు నడచుకోవాలని సూచించింది. దేశ సామాజిక నిర్మాణాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకుగాను తదుపరి ప్రచారంలో తమ ప్రసంగాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని స్పష్టంచేసింది. మార్చి 16న సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈక్రమంలోనే ఎన్నికల కోడ్ అమలుపై ఈసీ తాజాగా తన రెండో నివేదికను విడుదల చేసింది. తమవద్ద నమోదైన 90 శాతానికిపైగా ఫిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్, భాజపాకు సంబంధించిన కొన్ని ఫిర్యాదులు మినహా ఆయా పార్టీల నుంచి వచ్చిన పెద్ద కేసులేవీ పెండింగ్‌లో లేవని తెలిపింది. 'దేశంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి దాదాపు రెండు నెలలు పూర్తయ్యింది. ఇప్పటివరకు జరిగిన ప్రచారం చాలావరకు హింసారహితంగా, ప్రలోభాలు, గందరగోళానికి తావులేకుండా సాగింది' అని పేర్కొంది. జూన్ 1న చివరి దశ పోలింగ్ ముగియనుండగా.. 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# తిరుపతిలో పరిస్థితి అదుపులో ఉంది

**పులిపర్తి నానికి ఆస్పత్రిలో చికిత్స**
**తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్**

**తిరుపతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై దాడి ఘటన నేపథ్యంలో తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ రంగంలోకి దిగారు. పద్మావతి మహిళా వర్సిటీకి చేరుకుని ఘటనా స్థలిని పరిశీలించారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దాడిలో గాయపడిన పులివర్తి నాని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, క్షేమంగానే ఉన్నట్టు తెలిపారు. యూనివర్సిటీ వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. ఈవీఎంలు భద్రపర్చిన స్టాం÷-రగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశామని వెల్లడించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, నిందితులను గుర్తించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్టాం÷-రగ్ రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగివస్తుండగా.. నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలవగా, కారు పూర్తిగా ధ్వంసమైంది. దాదాపు 150 మందికిపైగా వైకాపా కార్యకర్తలు రాడ్లు, కత్తులతో వచ్చి దాడి చేశారని తెదేపా నేతలు ఆరోపించారు. నడవలూరు సర్పంచి గణపతి ఆధ్వర్యంలో దాడి జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనను చెవిరెడ్డి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఓటమి భయంతోనే దాడులకు దిగారని ధ్వజమెత్తారు. చెవిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన వైకాపా మూకలను అరెస్టు చేసే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు.

# ఎపిలో 81 శాతం వరకు పోలింగ్

**ఎస్ఈసీ ముఖేష్ కుమార్ మీనా వెల్లడి**

**అమరావతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో అర్ధరాత్రి 2 గంటల వరకూ పోలింగ్ జరిగినట్లు ఎస్ఈసీ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 2019 ఎన్నికల్లో 79.2 శాతం పోలింగ్ నమోదైందని ఈసారి దానికంటే పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. విజయవాడ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో 0.6 శాతం పోస్టల్ బ్యాలెట్?తో కలిపి మొత్తం 79.8 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. మే 13న జరిగిన ఎన్నికల్లో అర్ధరాత్రి 12 గంటల వరకూ 78.25 శాతం పోలింగ్ నమోదైనట్లు అంచనా వేశారు. వీటికి 1.2శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కలిపితే 79.4 శాతం నమోదవుతుందని వివరించారు. రాత్రి 12 తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు క్యూలో ఉన్నట్లు తెలిపారు. వారి కోసం ప్రత్యేకంగా కొత్త ఇ÷ఎం లు ఏర్పాటు చేశామన్నారు. సుమారు 20 కేంద్రాల్లో కొత్త ఇ÷ఎం లకు మాక్ పోలింగ్ నిర్వహించి ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. ఈరోజు మధ్యాహ్నం వరకు పూర్తి వివరాలు, నమోదైన పోలింగ్ శాతం కూడా వస్తుందని చెబుతున్నారు. ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ సరళిని బట్టి 81శాతం వరకు నమోదై ఉండవచ్చని తాము అంచనావేస్తున్నట్లు తెలిపారు.

# ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్

- ప్రాంతీయ పార్టీలదే ఇక హవా
- బిఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి
- కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు
- బిఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు
- కెసిఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్

**రాజన్న సిరిసిల్ల, మే14(పీపుల్స్ మోటివేషన్):**

పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రో÷-డడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మారథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# పల్నాడులో హింసాత్మక ఘటనలు దారుణం

**పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు**

**ఇసికి ఫిర్యాదు చేసిన మంత్రి అంబటి**

**అమరావతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

పల్నాడులో చాలా చోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గతంలో ఎన్నడూ జరగనంత అధ్వాన్నంగా పల్నాడులో ఎన్నికలు జరిగాయని తెలిపారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించారు. పల్నాడులో హింసాత్మక ఘటనలపై ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభ్యర్థులను తిరగొద్దని చెబితే.. తాను వెళ్లిపోయాను.. కానీ తన ప్రత్యర్థి మాత్రం యథేచ్ఛగా తిరిగారన్నారు. నార్నెపాడు, దమ్మాలపాడు, చీమల మర్రి గ్రామాల్లోని ఆరు బూత్‌లలో బూత్ క్యాప్చరింగ్ జరిగిందన్నారు. ఈ ఆరు బూత్‌లలోని పీఓ రిపోర్ట్ కాకుండా వెబ్ కెమెరాలను పరిశీలించాలని కోరారు. ఈ ఆరు బూత్‌లలో రీ-పోలింగ్ నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. కొత్తగణెళిషం పాడు గ్రామంలో టీడీపీ దాడులు చేస్తోందని.. మగవాళ్లంతా ఊరు విడిచి వెళ్లిపోయారన్నారు. గుళ్లల్లో దాక్కున్న మహిళల మీద దాడులు చేస్తున్నారని తెలిపారు. వాళ్ల వద్దకు వెళ్తోన్న కాసు మహేష్, అనిల్ యాదవ్ వంటి వాళ్లపైనా దాడులు చేశారన్నారు. పల్నాడంతా అరాచకంగా ఉందని తెలిపారు. పల్నాడులో రఫ్ కల్చర్ ఉంటుందని.. కానీ ఈసారి ఇంత రఫ్‌గా ఎప్పుడు ఎన్నికలు జరగలేదన్నారు. నా రికమెండేషన్‌తో వేసిన ఎస్ఐ, సీఐలు ప్రత్యర్థులకు అమ్ముడుపోయారు.. ఎవరేం చేయగలరు..? పల్నాడు పుట్టిన తర్వాత ఇంతటి అరాచకం ఎప్పుడూ జరగలేదు. పల్నాడులో గతంలో కూడా గొడవలు జరిగిన చరిత్ర ఉంది గొడవలు జరగవని ఎప్పుడూ నేను చెప్పలేదని మంత్రి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు బోండా, బుద్దా వెంకన్న కారుపై దుంగలతో దాడి జరిగిన విషయాన్ని విలేకరులు ప్రస్తావించగా.. జరిగిన మాట వాస్తవమే అని మంత్రి అంగీకరించారు. గత ఎన్నికల్లో స్థానికేతరులు నియోజకవర్గంలో ఉంటే లాడ్జీల్లో కూడా వెతికి బయటకు పంపారని తెలిపారు. ఈసారి ఏంటో పల్నాడు మొత్తం ముఖ్యంగా సత్తెనపల్లిలో అంతా గుంటూరోల్లే ఉన్నారన్నారు. పోలీసులు వారిని ఎందుకు బయటకు పంపలేదని ప్రశ్నించారు. ఎందుకు పోలీసులు వారితో చేతులు కలిపారో అర్థం కావడం లేదన్నారు. గుంటూరు నుంచి రాడ్లు, కర్రలతో కారులో వచ్చినా ఎందుకు పోలీసులు వారిని అడ్డుకోలేదు అర్థం కావడం లేదని మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.



# ఎండలతో ఉపాధి కూలీల్లో అనారోగ్యం

- **పనిప్రాంతాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం**

**విజయవాడ మే14(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇటీవల అక్కడక్కడా జల్లులు కురిశాయి. అయినా చాలాప్రాంతాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. కరోనా కూడా భయపెడుతోంది. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# ముందు జాగ్రత్తలే మేలు

- **అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ముఖ్యం**

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# కాంగ్రెస్ హామీలను నమ్మని ప్రజలు

- **బిఆర్‌ఎస్‌కు అనుకూలంగా ఓటు: నామా**

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అలవి కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ విజయానికి సోపానాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రతో రాష్ట్రంలో రాజయకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయని పేర్కొన్నారు. బస్సుయాత్రతో బీఆర్ఎస్‌కు తెలంగాణ అంతటా సానుకూల వాతావరణం ఏర్పడిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లోబీఆర్ఎస్‌కు మంచి సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు వేశారని, తన గెలుపు కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీపై పోరాడుతామని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి కోసం వలసబాట

**పట్టణాల్లో భవన కార్మిక కూలీలుగా జీవనం**

**హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ**

**విజయనగరం, మే14(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలసపోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు ఇప్పుడు కరోనా దెబ్బతీ మళ్లీ సొంతూళ్లకు రావడం పెరుగుతున్నాయి. వీరు ఇప్పుడు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. గతేడాది ఇలాగే వెళ్లిన వారు తిరిగి ఊళ్లకు చేరారు. మధ్యలో మళ్లీ ఉపాధి కోసం పట్టణాలకు చేరారు. తిరిగి సెకండ్‌వేవ్‌తో ఇప్పుడు సొంతూళ్లకు చేరుతున్న వారు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. హామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేసేవారు. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. ాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో విజయనగరం ఒకటి. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవు తున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మికకుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. అయితే కరోనా ఇప్పుడు వారి జీవితాల్లో తీరని వేదన మిగిల్చింది. పనులున్న చోట కరోనా కారణంగా లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూలతో తిరిగి ఊళ్లకు చేరుతున్నారు. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. విజయనగరం జిల్లాలోని ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో వృత్తి పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాదిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పని దొరక్క వలస పోతున్నారు.

# కాల్వల నిర్వహణపై దృష్టి పెట్టండి

**ఐదేళ్లుగా పూడికతో పేరుకుపోయిన కాల్వలు**

**జనసేనాని పవన్ కళ్యాణ్ డిమాండ్**

**అమరావతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

గత ఐదేళ్లుగా అద్వాన్నంగా తయారైన కాలువల నిర్వహణను తక్షణమే చేపట్టాలని జనసేన డిమాండ్ చేసింది. యుద్ధ ప్రాతిపదికన కాలువలకు మరమ్మతులు చేపట్టాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాలువల నిర్వహణ పనులపై గత అయిదేళ్లుగా దృష్టిపెట్టలేదని విమర్శించారు. సాగు నీటి అవసరాలు తీర్చే కాలువలు, వాటికి సంబంధించిన డిస్టిబ్యూటరీ వ్యవస్థలకు అవసరమైన నిర్వహణ, మరమ్మతులు వేసవి సమయంలో చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగిసిన తరుణంలో మధ్యంతర ప్రభుత్వం ఈ అంశంపై జలవనరుల శాఖతో సమీక్షించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు కాలువలకు సంబంధించిన నిర్వహణ పనులపై దృష్టి సారించాలని జనసేనాని తెలిపారు. రాష్ట్రంలో ఏ పంట కాలువ చూసినా పూడిక చేరిపోయి, తుప్పలు, తూటి కాడలు పెరిగిపోయి ఉన్నాయన్నారు. కాలువలకు నీరు వదిలినా ప్రవాహం ముందుకు వెళ్ళే పరిస్థితి లేదన్నారు. చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదన్నారు. గత యేడాది పశ్చిమ కృష్ణా డెల్టాలో పంటలు ఎండిపోవడానికి కాలువల నిర్వహణ సరిగా లేకపోవడమే కారణమన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా రైతాంగం నుంచి ఈ సమస్యపైనే ఎక్కువ విజ్ఞాపనలు వచ్చాయని తెలిపారు. జలవనరుల శాఖ యుద్ధ ప్రాతిపదికన కాలువలకు, లాకులకు మరమ్మతులు ఈ వేసవి ముగిసేలోగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రుతు పవనాలు ప్రవేశించేలోగా పనులు పూర్తయితేనే రైతాంగానికి మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.

# చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి

**ఇవిఎలను తరలిస్తుండగా వైకాపా దాడి**

**చెదరగొట్టిన పోలీసులు**

**తిరుపతి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో పోలింగ్ జరిగాక కూడా వైఎస్సార్సీపీ దాడులు సాగాయి. ఎన్నికల కమిషన్ ఎన్నిచర్యలు తీసుకుంటున్నా వైసీపీ నేతల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఏపీ వ్యాప్తంగా జరిగిన పోలింగ్‌లో వైసీపీ పలు కుట్రలు పన్నింది. పలు జిల్లాల్లో అరాచకాలు, అల్లర్లకు పెద్ద ఎత్తున పాల్పడింది. మంగళవారం ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద పలు అవకతవకలకు ప్లాన్ చేసినట్లు సమాచారం. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడ్డారు. తాజాగా చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసీపీ నేతలు హత్యాయత్నానికి పాల్పడ్డారు. నానితో పాటు ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డిపై కొంతమంది వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. స్టాం÷-రగ్ రూము వద్ద ఈవీఎంలను తారుమారు చేసే యత్నం జరుగుతున్నట్టు సమాచారం రావడంతో పులివర్తి నాని అక్కడకు వచ్చారు. ఈ సమయంలో వైసీపీ కార్యకర్తలు భారీగా ఉండటం చూసిన నాని వారిని ప్రశ్నించారు. అయితే ఈ సమయంలో వారు ఒక్కసారిగా నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది. దాడిని నిరసిస్తూ కూటమి నేతలు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పులివర్తి నాని కారు ధ్వంసం, గన్‌మెన్ ధరణికి తీవ్ర గాయాలయ్యాయి. 150 మందికిపైగా రాడ్లు, కత్తులతో వచ్చి దాడి చేసి భయాభ్రాంతకులకు గురిచేశారని ఎన్డీఏ కూటమి నేతలు ఆరోపించారు. నడవలూరు సర్పంచి గణపతి, రామాపురానికి చెందిన వైసీపీ నేత భాను అతని అనుచరుల ఆధ్వర్యంలో ఈ దాడి జరిగిందని వాపోయారు. ఈ ఘటనను చెవిరెడ్డి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఓటమి భయంతోనే దాడులకు దిగారని విరుచుకుపడ్డారు. చెవిరెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన వైసీపీ మూకలను అరెస్టు చేసే వరకు ఆందోళన విరమించేది లేదని కూటమి నేతలు, కార్యకర్తలు స్పష్టం చేశారు. దాడి సమాచారం తెలుసుకున్న ఎన్డీఏ కార్యకర్తలు మహిళా వర్సిటీ ప్రాంగణానికి చేరుకున్నారు. నిందితులు అక్కడే ఉన్నారనే సమాచారంతో పద్మావతి మహిళా వర్సిటీ చెట్టు పక్కల గాలింపు చర్యలు చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతంలో ఉన్న ఓ కారులో వైసీపీ జెండాలు, మద్యం బాటిళ్లు, మారణాయుధాలు ఉండటంతో ఆ కారును ధ్వసం చేశారు. మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో స్టాం÷-రగ్ రూమ్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో వైసీపీ గూండాలు మారణాయుధాలతో యథేచ్ఛగా తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నాని, కూటమి నేతలు ప్రశ్నించారు. ఈ ఘటనతో మహిళా వర్సిటీ ప్రాంగణం రణరంగంలా మారింది. భారీగా పోలీసు బలగాలు చేరుకుని పరిస్థితిని అదుపు చేశాయి. ఈ ఘటనతో స్టాం÷-రగ్ రూం వద్ద భద్రతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా.. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు టీడీపీ నేతలు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.

# పల్నాడులో పోలీసుల ప్రేక్షకపాత్ర

**టిడిపికి కొమ్ము కాశారన్న అనిల్ యాదవ్**

**నరసరావుపేట, మే14(పీపుల్స్ మోటివేషన్):**

పల్నాడులో టీడీపీ అరాచకాలకు తెగబడిందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. కొందరు పోలీసులు టీడీపీ అభ్యర్థుల్లా వ్యవహరించారు.. టీడీపీ దాడులపై మేం ఫోన్లు చేసినా పోలీసులు స్పందించలేదన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఓటమి అక్కసుతో టీడీపీ నేతలు దాడులకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మాచర్లలో టీడీపీ నేతలు విధ్వంసం సృష్టించారని.. పిన్నెల్లి, ఆయన కుమారుడిపై టీడీపీ నేతలు దాడి చేశారన్నారు. పోలింగ్ బూత్ లోపలికి వెళ్లి టీడీపీ నేతలు దాడులు చేశారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన గ్రామాలపై దాడులకు దిగారు. పల్నాడు ఎస్పీకి ఫోన్ చేసినా స్పందించలేదు పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా పనిచేశారంటూ అనిల్ మండిపడ్డారు. ÷రిందరు అధికారులు టీడీపీకి కొమ్ము కాశారని గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు మాకు వ్యతిరేకంగా పనిచేశారు. నన్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ అభ్యర్థులకు ఈసీ రూల్స్ వర్తించవా?' అంటూ గోపిరెడ్డి ప్రశ్నించారు.

# మిగతా మూడు దశల్లో మార్పు వచ్చేనా

**కాంగ్రెస్ నినాదాల్లో కానరాని స్పష్టత**
**ప్రజల్లో భరోసా కల్పించలేక పోతున్న నేతలు**

**న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్‌లో మార్పు కనిపించడం లేదు. ప్రజలకు చేరువయ్యే ప్రకటనలు రావడం లేదు. కేవలం డబ్బుల పంపిణీ, మహిళల ఖాతాల్లో లక్ష జమవంటి పథకాలతో ఎన్నికల్లో గట్టెక్కాలని చూస్తోంది. కర్నాకట తరవాత తెలంగానలో అధికారం రావడంతో అలాంటి పథకాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించి ముందుకు సాగుతోంది. కర్నాటకలో బిజెపి అవినీతి, తెలంగాణలో కెసిఆర్ అహంకారం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. అంతేగాని సంస్థాగతంగా కాంగ్రెస్ బలంగా ఉందనడానికి లేదు. కాంగ్రెస్ ఉచిత హామీలు ఏ మేరకు ఫలించాయన్నది రేపటి ఫలితాల్లో తేలనుంది. దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కేవలం 2.32 శాతం మాత్రమే సంపాదించింది. ఉత్తరాఖండ్‌లో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించే పరిస్థితులు ఉన్నప్పటికీ గెలిపించగల నాయకత్వం లేదని రుజువు చేసుకుంది. పంజాబ్‌లో ఆఖరి రోజుల్లో ముఖ్యమంత్రిని తొలగించి, ఆచరణ సాధ్యం కాని ప్రయోగాలు చేసి కుప్పకూలిపోయింది. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పంజాబ్‌లో డిపాజిట్ కోల్పోయారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది. 2014లో కాంగ్రెస్ 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉండేది. ఇప్పుడు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. 2013కు ముందు 15 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలో ఉండేది. 2020 ఎన్నికల్లో ఆ పార్టీకి ఢిల్లీలో కేవలం 5 శాతం ఓట్ల కంటే తక్కువ వచ్చాయి. 63 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకుని పోయింది. ఢిల్లీ, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ తలరాతని మార్చగలగిన శక్తి ఇప్పుడున్న ముగ్గురు నేతలకు లేదు. అయితే కాంగ్రెస్ ఇప్పటికీ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎంతో కొంత బలంగా ఉన్నది. ఇందులో కర్నాకట, తెలంగాణల్లో అధికారం దక్కించుకుంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా క్రింది స్థాయి నుంచి పార్టీలో జవజీవాలు కల్పించాల్సి ఉన్నది. గ్రామ స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాల్సి ఉన్నది. దళితులు, వెనుకబడిన వర్గాలు మళ్లీ కాంగ్రెస్ పట్టులోకి వచ్చేందుకు ఏమిచేయగలమా అని ఆ పార్టీ నేతలు ఆలోచించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ జనంలో కదలిక తేగలిగిన పరిస్థితిలో ఉన్నదా లేదా, తెచ్చేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆ పార్టీ నేతలే చర్చించుకోవాలి. జనంలో కదలిక రావాలంటే జనాన్ని ఆలోచింపచేసే ఒక సిద్ధాంతం, లేదా నినాదం అవసరం. ఎలాంటి నిర్ణయాలు తీసుకుని వెళితే ప్రజలు నమ్ముతారన్నది ముఖ్యం. ఆ దిశగా ఆలోచన చేయాలి. లేకుంటే కాంగ్రెస్ చరిత్రపుటల్లో మాత్రమే కనిపిస్తుంది. అందుకు మిగిలిన మూడు దశల ఎన్నికల్లో అయినా సంయమనంతో, స్పష్టతతో ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే కాంగ్రెస్‌ను నమ్ముతారు. మైఆనర్టీ ఓట్ల కోసం వెంపర్లాడితే మెజార్టీ ప్రజల తిరస్కరణకు గురికాక తప్పదు.

# కాంగ్రెస్ కూటమి నేతల ప్రేలాపనలు !

దేశంలో పార్లమెంట్ ఎన్నికలు నాలుగు దశల్లో పూర్తి అయ్యాయి. మరో మూడు దశల్లో పూర్తి కావాల్సి ఉంది. జూన్4న ఎన్నికల ఫలితాలు వస్తాయి. తామే అధికారంలోకి వస్తున్నామని ఇండియా కూటమి నేతలు భావిస్తున్నారు. 4న ఫలితాల తరవాత 5న జైలునుంచి బయటకు వస్తానని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ చెబుతున్నారు. ఈ దశలో ఇప్పటికీ ఇండియా కూటమి నేతల్లో ఐక్యత కానరావడం లేదు. అలాగే దేశ ప్రయోజనాల విషయంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పాక్ వద్ద అణుబాంబు ఉందని కాంగ్రెస్ నేత మనిశంకర్ అయ్యర్, కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాలు చేసిన ప్రకటనలు దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. మన రక్షణ సంపత్తిని తక్కువ చేసి చూపేలా..పాక్‌ను వెనకేసుకుని వచ్చేలా ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే ఈ ఇద్దరూ దేశద్రోహానికి పాల్పడ్డారనే చెప్పాలి. ఇలాంటి వారితో ఇండియా కూటమిని నడుపుతున్న కాంగ్రెస్ దేశానికి ఎలాంటి భరోసా ఇస్తుందన్నది అనుమానమే. దేశ రక్షణ విషయంలో చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రజల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న వారికి గట్టి బుద్ధి చెప్పాల్సి ఉంది. ఓ వైపు పాక్‌లో అంతర్గత సంక్షోభం నెలకొంది. ఆక్రమిత కాశ్మీర్‌లో ఆందోళనలు ఉధృతం అయ్యాయి. వారంతా పాక్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. తమను భారత్‌లో విలీనం చేయాలని కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితులు గమనించకుండా పాక్ గాజులు వేసుకోలేదని వ్యాఖ్యలు చేయడం మన బలగాలను తక్కువ చేయడం తప్ప మరోటి కాదు. నిజానికి కాశ్మీర్ నేతలు ఎప్పుడూ పాక్ పక్షమే. వారు తిన్నింటివాసాలు లెక్కపెట్టే రకం. ఫరూక్ అబ్దుల్లా కావచ్చు..మెహబూబా ముఫ్తీ కావచ్చు... వారికి పాక్‌పైనే ప్రేమ ఎక్కువ. పాక్‌పై ఈగ వాలకుండా శల్యసారథ్యం చేస్తుంటారు. ఈ క్రమంలో కాంగ్రెస్ తమ కూటమి నేతలకు హితబోధ చేయాలి. పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని హెచ్చరించాలి. దేశానికి రాజకీయంగా ప్రత్యమ్నాయశక్తిగా ఎలా అవతరించాలో..ప్రజలకు అండగా ఉండడానికి..వారిలో నమ్మిక కలిగించడానికి ఎలాంటి చర్యలకు ఉపక్రమించాలో చర్చించాలి. గతంలో చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకుని, దేశానికి దిశదశను చూపే దార్శనికతను ప్రదర్శించాలి. అధికారంలో ఉన్న బిజెపి మైనార్టీలను అణచివేస్తున్నారనీ, గాంధీజీని హత్య చేసిన వాళ్లను కీర్తిస్తున్నారంటూ కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు సంధించడం ద్వారా లాభం లేదు. అలా అయితే కాంగ్రెస్ హయాంలో హిందువులు ఊచకోతకు గురయ్యారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం, మైనారిటీలపై క్రూరంగా దాడులు చేయడం, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడమేనా అని మోడీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేయడం ద్వారా గత పాపాలను కడిగేసుకోలేమని కాంగ్రెస్ గుర్తించి ఉంటే బాగుండేది. మోడీ చేస్తున్నది ప్రజా కంటక పాలన అయితే...దాని గురించి గట్టిగా చర్చించి ఓ రాజకీయ సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదికూడా ప్రజలు నమ్మగలగాలి. దేశంలో ఎన్నికలు తుదిదశకు చేరుకుంటున్న వేళ కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగేలా చేసుకోవాలి. సమస్యలను ఆకళింపు చేసుకుని, వాటి పరిష్కారానికి మార్గాలను సూచించి గట్టిగా వివరించే సమర్థమైన నేతలు ఎవరూ కాంగ్రెస్‌లో లేరు, వారసత్వ బలహీనతలనుంచీ, వంధిమాగధత్వం నుంచీ, కోటరీల ద్వారా రాజకీయాలు చేసే స్వార్థపర నేతలనుంచీ, ఒకర్నొకరు వెన్ను పొట్లు పొడుచుకునే సంస్కృతి నుంచీ, పైరవీ కారులనుంచీ, దళారులనుంచీ కాంగ్రెస్ తనను తాను వదుల్చుకోలేకపోతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్ సమకాలీనత్వాన్ని కోల్పోతున్నది. పూర్తిగా తనను ప్రక్షాళనం చేసు కొని, కాయకల్ప చికిత్స జరిపించుకుని జనంలోకి వెళ్లగలిగే నేతల్ని,కార్యకర్తల్ని తయారు చేసుకున్నప్పుడే కాంగ్రెస్ జీవించగలదు. దీనిని గుర్తించడంలోనూ కాంగ్రెస్ సిద్ధంగా లేదు.ఎన్నికల్లో ఎక్కడకు వెళ్లినా రాహుల్, ప్రియాంకలనే నేతలుగా చూపుతున్నారు. వారే భావి ప్రధానులుగా చిత్రీకరిస్తున్నారు. తెలంగాణ,ఎపిల్లో రాహుల్ ప్రధాని అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. ఇది వారసత్వ భావజాలానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. దేశంలో ప్రజలు నిత్యం భయం, అభద్రతల మధ్య నలిగిపోయేలా మోడీ పరిపాలన ఉందంటూ చేస్తున్న వ్యాఖ్యలతో పరిస్థితితులు చక్కబడవని గుర్తించాలి. ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ, మణిశంకర్ అయ్యర్ లాంటి పిల్లులను చంకన పెట్టుకుని ఊరేగితే ప్రజల్లో విశ్వాసం కల్పించలేరు. మతపరమైన విభజనను ఎదుర్కొన్న మన దేశం ఇప్పుడిప్పుడే గాయాల నుంచి కోలుకుం టోంది. ఇక్కడి మెజార్టీ ప్రజలను తక్కువ చేసి చూసే పరిస్థితులనుంచి కాంగ్రెస్ బయటపడడం లేదు. కేవలం ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఎలాంటి బాధ్యతలేని ప్రకటనలనైనా చేస్తుంది. నిజానికి మోడీపై వ్యతిరేకత మరో రూపంలో ఉంది. ధరలు, నిరుద్యోగం, పెట్రో, గ్యాస్ ధరల పెంపు, జీఎస్టీ వాయింపులు, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం వంటివి ముఖ్యం. వీటిని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ తనవద్ద ఉన్న ప్రణాళికలను ప్రజలకు వివరించలేక పోతోంది. ఇంకా నగదు బదిలీలపైనే దృష్టి సారించింది. ఇది దివాళా పథకం తప్ప మరోటి కాదు. అలాగే ఫరూక్ లాంటి వారు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకోవాలి. ఈ క్రమంలో దేశానికి ఏంచేయబోతున్నారో చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో రెండు యుద్ధాలు చేసి ఓడి పోయింది. పోటీ చేసిన ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతి ఎన్నికలోనూ పార్టీ దెబ్బతింటూ వస్తోంది. ఈ విషయాలన్నీ గమనించి ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే ప్రజల్లో నమ్మకం వస్తుంది. అలాగే కాంగ్రెస్ నేతలతో పాటు, కూటమి నేతలు చేసే చిల్లర వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకుని ఖండించాలి. రామమందిరంపైనా కొందరు నేతలు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇలాంటివి కూడా క్షమించరానివని గుర్తించాలి. అప్పుడే ప్రజలు కూడా కాంగ్రెస్‌ను నమ్ముతారు.

## సైద్ధాంతిక భావజాలంతో బిజెపి

- **దూకుడు రాజకీయాలతో పట్టు**

**న్యూఢిల్లీ, మే14(పీపుల్స్ మోటివేషన్):**

భారతీయ జనతా పార్టీకి ఒక సైద్ధాంతిక భూమిక ఉన్నది. పద్ధతి ప్రకారం అది తన సిద్ధాంతాన్ని జనంలోకి చొచ్చుకునిపోయేలా చేస్తున్నది. కాంగ్రెస్ వారసత్వాన్నీ, సిద్ధాంతాన్నీ, ఆ పార్టీ నేతలను చరిత్ర పుటల్లోంచి తొలగించి తన సిద్ధాంతాన్ని, భావ జాలాన్ని ప్రవేశ పెట్టేందుకు బిజెపి పకడ్బందీగా పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు అయిన దళితులు, ఆదివాసీలను తన వైపుకు తిప్పుకునేందుకు, ఓబీసీలను ఆకర్షించేందుకు బిజెపి పద్ధతి ప్రకారం ప్రయత్నిస్తోంది. అదే ఇప్పుడు కాంగ్రెస్‌ను పూర్తిగా దెబ్బతీసి బిజెపిని బలపడేలా చేస్తోంది. కరిమింగిన వెలగపండులా కాంగ్రెస్ డొల్లగా మారినా ఈ నిజాన్ని గుర్తించడం లేదు. ప్రతి రాష్ట్రంలోనూ పలుకుబడిగల వివిధ వర్గాల నేతలు బిజెపిలో చేరేందుకు ఉత్సుకత ప్రదర్శిస్తున్నారు. మోడీ కూడా ఎప్పటికప్పుడు ప్రజల్లో తన సమర్థ నాయకత్వ లక్షణాల ద్వారా ఆకట్టుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కానీ, ఆ పార్టీతో కలిసి పనిచేసే శక్తులు కానీ ఒక ప్రత్యామ్నాయ రాజకీయ సిద్ధాంతాన్ని పటిష్ఠం చేసుకుని దాన్ని జనంలో ఉధృతంగా ప్రవేశపెట్టనంతవరకూ ఆ పార్టీకి ఊపు వచ్చే అవకాశాలు లేవు. బిజెపికున్న భావజాలాన్ని మార్చలేరు. తెలంగాణలో కేసిఆర్‌కు మించిన రాజకీయజ్ఞానం ఎవరికీ లేదనుకున్నారు. కానీ ఆయన అహమే గత ఎన్నికల్లో దెబ్బకొట్టింది. అలాకాకుండా ప్రజలకు చేరువయ్యేలా కార్యక్రమాలు ఏ పార్టీకైనా అవసరం. ఎంతటి వారినైనా సైద్ధాంతికంగా దెబ్బకొట్టగల ఘనులు బిజెపిలో ఉన్నారు. అంబేడ్కర్, మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు వంటి నేతల్ని బిజెపి సొంతం చేసుకుని జనంలో వారి గురించి చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ నిశ్చేష్టగా చూస్తున్నది. మొన్నటికి మొన్న పివికి భారతరత్న ఇవ్వడం ద్వారా కాంగ్రెస్‌ను మోడీ దెబ్బకొట్టారు. స్వాతంత్య్ర సమరయోధులను స్మరిస్తున్నా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదు. పైగా తమ పార్టీయే స్వాతంత్య్రాన్ని తెచ్చిందని చెప్పుకుంటుంది. తన మార్కు దేశభక్తిని బిజెపి జనంలోకి ప్రవేశపెడుతున్నా నివ్వెరపోయి చూస్తున్నదే తప్ప చెప్పుకోవడానికి పెద్దగా స్పందించడం లేదు. ఈ క్రమంలోనే తెలంగాణలో పెద్ద ఎత్తున ప్రచారకార్యక్రమాలు బిజెపి సాగిస్తోంది. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో రెండంకెల సీట్లు సాధిస్తామని ధీమాగా ఉంది. కెసిఆర్‌ను అదేపనిగా విమర్శిస్తోంది. తెలంగాణకు ఏం చేశారంటే చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. అయినా అంతా తమ చలవే అన్నచందంగా బిజెపినేతలు ప్రచారం గుప్పించారు. తెలంగాణకు ఒక్క ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్ఈఆర్, ట్రిపుల్ ఐటీ, ఎన్ఐడీ, మెడికల్ కాలేజీలు, నవోదయ పాఠశాలలు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు విఫలమైందో చెప్పాటని గతంలో బిఆర్ఎస్ ప్రశ్నించినా ప్రజల్లో పెద్దగా స్పందన రాలేదు.

## అంచనాకు అందని ఓటరునాడి

- **పెరిగిన ఓటింగ్ శాతంతో అందరిలోనూ ధీమా**
- **రాష్ట్రవ్యాప్తంగా 3శాతం వరకు పెరిగిన ఓట్లు**

**హైదరాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించింది. గతంలో ఓటు వేసిన తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు నెలల క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది. ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్ సరళిని బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. అయితే పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని పరిగణనలోకి తీసుకొని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులకు చెప్తున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని అందుకున్నది. ఆరేడు స్థానాల్లో రాష్ట్ర పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైత న్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. ఐదు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్‌ల వద్ద మోహరించాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించాయి. సోమవారం మాత్రం అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్‌శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్ర సగటుకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం, పోలింగ్‌శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారనేది అంచనాకు అందడం లేదు. జాతీయ పార్టీలు రెండూ తొలి నుంచీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావనను, వాటి ఆశలను బీఆర్ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉన్నది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62.72 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఫలితాలు ఆశ్చర్యపరిచాయి. 2018లో రెండోసారి 88 అసెంబ్లీ స్థానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకున్నది. మొత్తం మీద ఈ పెరిగిన పోలింగ్‌శాతం రాష్ట్రంలోని కాంగ్రెస్‌కు, కేంద్రంలో మూడోసారి అధికారం కో సం పోటీపడుతున్న బీజేపీకి కలిసి వస్తుందా? లేదంటే, తెలంగాణ బీఆర్ఎస్‌కు కలిసివస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

## ఎండలదృష్ట్యా బయటకు రాకండి

- **ప్రజలకు వైద్యుల సూచన**

**ఆదిలాబాద్, మే14(పీపుల్స్ మోటివేషన్):**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండలు మండిపోతున్నాయి. వారం రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరిగింది. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం

**యాదాద్రి, మే14(పీపుల్స్ మోటివేషన్):**

విష్ణుమూర్తి యొక్క దశావతారాలలోని 4వ అవతారమే నరసింహస్వామి అవతారం. నృసింహ జయంతి వైశాఖ శుక్ల చతుర్ధతి నాడు జరుపుకొంటారు. నరసింహస్వామి రూపంలో దేహం మానవ రూపం, తల సింహం రూపంలో అవతరించిన దేవుడు.నృసింహస్వామి మహా శక్తి వంతమైన అవతారంగా చూడాలి. ఇదే రోజున విష్ణుమూర్తి హిరణ్యకశిపుడిని సంహరించి, ధర్మాన్ని నిలబెట్టాడు కాబట్టి నృసింహ జయంతిని వేడుకగా జరుపుకొంటారు. నృసింహ జయంతి వృత్తాంతం ప్రకారం ప్రహ్లాదుడి కోసం ఆయనజన్మించారు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు. సాధు పరిరక్షణ కొరకు, దుష్టశిక్షణ కొరకు ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరిస్తాడు. అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారు. వానిలో అతి ముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటారు. ఈ దశావతారాలలో నాలుగవ అవతారము నారసింహావతారము. మహాలక్ష్మిని సంబోధించే 'శ్రీ' పదాన్ని చేర్చి శ్రీనారసింహుడని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. హిరణ్యకశ్యపుడిని అంతమొందించి, ప్రహ్లాదుడినికాపాడే లక్ష్యంతో ఈ అవతారం ఏర్పడింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation





## నేడు డబుల్ ఇస్మార్ట్ వీడియో విడుదల

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఇస్మార్ట్' శంకర్. 2019లో విడుదలైన ఈ చిత్రం అటు పూరి, ఇటు రామ్‌కు ఓ డిఫరెంట్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ మూవీ కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' వస్తోంది. మే 15వ తేదీన ఈ మూవీకి సంబంధించి 85 సెకన్ల వీడియోను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో 'డబుల్ ఇస్మార్ట్ రీక్యాప్' అంటూ స్పెషల్ వీడియో పూరి జగన్నాథ్ విడుదల చేశారు. 'ఇస్మార్ట్ శంకర్' మూవీలోని సన్నివేశాలతో పాటు అప్పుడు థియేటర్స్‌లో అభిమానులు చేసిన సందడితో కూడిన సన్నివేశాలను ఇందులో పొందుపరిచారు.

## వేట్టాయన్ పూర్తి చేసిన రజనీకాంత్



వయసుతో సంబంధంతో లేకుండా యువ హీరోలతో పోటీ పడుతూ వరుస చిత్రాల్లో నటిస్తున్నారు తలైవా రజినీకాంత్. సెట్స్ మీదున్న సినిమాల్ని త్వరగా పూర్తి చేస్తూ, కొత్త కథల్ని ఆహ్వానిస్తూ మెరుపు వేగం ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కథానాయకుడిగా టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో రూపొందుతున్న 'వేట్టయాన్' ఇప్పటికే ఆయన పార్ట్ చిత్రీకరణ పూర్తి చేశారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. దర్శకుడు, చిత్రబృందం రజనీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఫొటోని అందులో పంచుకుంది. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, రానా దగ్గుబాటి, ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరులోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రానికి ఇంకా తెలుగు టైటిల్ ఖరారు కాలేదు. ఈ చిత్రం తర్వాత లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చిత్రం కోసం రంగంలోకి దిగుతారు. ఆ తర్వాత 'జైలర్ 2' పట్టాలెక్కించే ప్రయత్నాలు చేస్తున్నారు.




## అల్లు శిరీష్..బడ్డీ ఫస్ట్ లుక్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ అల్లు శిరీష్ ప్రస్తుతం బడ్డీ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న బడ్డీ నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ వీడియోను లాంఛ్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. రౌడీ గ్యాంగ్ టెడ్డీని చంపేందుకు ప్రయత్నించే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ వీడియో చెబుతోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఆ పిల్ల కనులే సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను ఉదయం 10 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. హీరోహీరోయిన్లు ఫోన్‌లో చిట్‌చాట్ చేస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇక టెడ్డీ మనుషుల్లా ప్రవర్తించడం.. రౌడీలు టెడ్డీని టార్గెట్ చేయడం.. అల్లు శిరీష్ టెడ్డీని కాపాడేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నాడనే అంశాల చుట్టూ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆర్య నటించిన టెడ్డీకి రీమేక్‌గా వస్తున్న ఈ చిత్రానికి సామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేళ్ రాజా సమర్పణలో ఆధన జ్ఞానవేళ్ రాజాతో కలిసి నిర్మిస్తున్నారు. బడ్డీలో అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేశ్ కుమార్, మహ్మద్ అలీ, ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. బడ్డీకి హిప్ హాప్ తమిజా సంగీతం అందిస్తున్నాడు. అల్లు శిరీష్ ఈ సారి ఎవరూ టచ్ చేయని స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు గ్లింప్స్‌తో అర్థమవుతోంది. అల్లు శిరీష్ చివరగా ఊర్వశివో రాక్షసివో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అందుకోలేకపోయింది.



## సైంధవితో తెగదెంపులు చేసుకున్న జివి ప్రకాశ్

**ఇద్దరం విడిపోతున్న ప్రకటన**

తమిళ సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ ఆయన భార్య గాయని సైంధవితో విడిపోతున్నట్లు ప్రకటించారు. 11 ఏళ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు పలుకుతున్నట్లు ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్టు చేశారు. ఆస్కార్ అవార్డ్ విన్నర్ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ మేనల్లుడు. అయిన జీవీ ప్రకాశ్.. 2013లో తన బాల్య స్నేహితురాలు సైందవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. 2020లో వారికి ఓ కూతురు పుట్టింది. ప్రస్తుతం పలు కారణాల వల్ల ఇద్దరూ విడిపోతున్నారు. 'చాలా ఆలోచించిన తర్వాత 'సైంధవి, నేను 11 ఏళ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాం. మానసిక ప్రశాంతత, ఇద్దరి జీవితాల్లో మెరుగుకోసం ఒకరికొకరం పరస్పర గౌరవంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇలాంటి కీలక తరుణంలో మా ప్రైవసీకి భంగం కలిగించకుండా ఉండేందుకు మీడియా, స్నేహితులు, అభిమానులు మా నిర్ణయాన్ని అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాం. ఇక నుంచి మేము వేరవుతున్నట్లు అంగీకరిస్తున్నాం. ఈ నిర్ణయం ఇద్దరికీ ఉత్తమమని నమ్ముతున్నాం. ఈ క్లిష్ట సమయంలో మీ మద్దతు చాలా అవసరం' అని జీవీ ప్రకాశ్ పేర్కొన్నారు. తమిళంతోపాటు, తెలుగులో కూడా ఎన్నో హిట్ చిత్రాలకు జీవీ సంగీతం అందించారు. యుగానికి ఒక్కడు, రాజా రాణి, 'అసురన్', 'సురరై పోట్రు' లాంటి సూపర్ హిట్ చిత్రాలకు పాటలు అందించిన ఆయన తెలుగులో ఉల్లాసంగా ఉత్సాహంగా, 'డార్లింగ్', ఎందుకంటే ప్రేమంటా, ఒంగోలు గిత్త, రాజాధి రాజా, జెండాపై కపిరాజు తదితర చిత్రాలకు సంగీతం అందించారు. హీరోగా 15 చిత్రాల్లో నటించారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com